కొగిలి సంసారం

చొప్పకట్ల చంద్రమౌళి

రగ్గులను కూడా కొరికే పుష్యమాసపు చలి ఉదయం ఏడుగంటలైనా ఇంకా తగ్గముఖం పట్టలేదు.

కిటికీతలుపులూ గదితలుపులూ మూసుకుని ఆరడుగుల మనిషి మూడడుగులై రగ్గుమీద రగ్గు కప్పుకుని పడుకున్నాడు మూర్తి.

అతని చెల్లెలు సంధ్య వచ్చి కాఫీ తాగడానికి రమ్మని లేపింది.

'ఊఁ...' అంటూ ముసుగు తన్నాడేకాని లేవలేదు మూర్తి.

పదినిముషాల తర్వాత బయట ఎవరిదో అపరిచితమైన స్త్రీ కంఠం వినిపించింది. మెల్లగా ముసుగు తీశాడు. కండ్లు నులుముకుంటూ బయటకు వచ్చాడు.

అతని చెల్లెండ్లతో మాట్లాడుతూ ఒకామె నిలుచుంది. ఆమెవరో మూర్తికి తెలియదు, వయసు ఇరవై రెండుకు పైననే ఉంటుంది.

మూర్తి గదినుండి బయటకురాగానే ఆమె మాట్లాడ్డం ఆపేసింది. ఒక్కక్షణం మూర్తివైపు మాటిగా చూసి సంధ్య వైపు ఎంక్వైరీ పోజ్ వేసింది.

మూర్తి సాధారణంగానే ఆమెవైపు చూసి వంటింట్లోకి వెళ్ళిపోయాడు.

'సంధ్యా! కాసిని వేడినీళ్ళు తీసుకరా' అని మూర్తి వంటింట్లోనుండే కేక వేశాడు.

సంధ్య వంటింట్లోకి వచ్చింది.

'ఆమె వెళ్ళిపోయిందా?' అడిగాడు మూర్తి.

'పోయింది' అంది సంధ్య.

'ఎవరామె?' ఆతృతగా అడిగాడు మూర్తి.

సంధ్య అన్నయ్యవైపు అదోలా చూసింది.

'పేరు కరుణ. ఊరు పేరేదో చెప్పింది జ్ఞాపకంలేదు. పాళ్ళాయనకు ఈ మధ్యే మన ఊరికి బదిలీ అయిందట. మన వీధిలోనే మీనాక్షమ్మగారింట్లో అద్దెకుంటున్నారు. చాలా సోషల్‌గా ఉంటుందన్నయ్యా' అంది సంధ్య.

మూర్తి కాఫీ తాగి ఓ నవల చేతిలో పట్టుకుని ఇంటి ముందు బీరెండకు కూర్చున్నాడు.

రాత్రి చదవడం ఆపి మలకవేసిన పేజీ తీసి నాలుగు పంక్తులు చదివాడు. ఇంతలో మీనాక్షమ్మ ఇంటిముందు కూరగాయల బండివాడిని పిలుస్తున్న కరుణకంఠం ఇంగున మోగింది.

పుస్తకం పేజీ మలుపకుండానే చటుక్కున మూశాడు. బేరం చేస్తున్న కరుణ వైపే చూస్తూండిపోయాడు.

బండి వెళ్ళిపోయింది. చేతిలో వంకాయలు పట్టుకొని అలాగే నిలుచుని చిరునవ్వు నవ్వుతుంది కరుణ.

ఆ చూపులో ఏదో వెచ్చదనం ఎచ్చి మూర్తి చలిని తగ్గించినట్లుగా పైన కప్పుకున్న టర్కీ టవల్‌ను తీసివేశాడు.

మూర్తి ఖచ్చితమైన బ్రహ్మచర్యంతో ఇరవై అయిదు వసంతాలు గడిపాడు.

నిశ్చలమైన అతని మనస్సులో కరుణ చూపులూ, చిరునవ్వులూ రాయివేసిన నీటి అలలలా కలవరపరిచాయి.

తనలో కలిగిన వికారానికి తనే ఆశ్చర్య పోయాడు. ఇన్ని సంవత్సరాలుగా ఆడవాళ్ళతో కలసి మెలసి పని చేసినా తనలో ఇటువంటి ప్రేరణ ఎన్నడూ కలుగలేదు.

ఇంతలో కరుణను పలుకరిస్తూ మరో అమ్మాయి వచ్చింది. కరుణ చూపుల సరళరేఖవెంట పరుగులుపెట్టిన ఆ అమ్మాయి చూపులు మూర్తివేపే ఆగిపోయాయి.

మూర్తి శకీమని మళ్ళీ పుస్తకం తెరచాడు. ఏదో పేజీ—అసలు పేజీలనుండి అతని మనస్సు ఎగిరిపోయింది.

ఆ అమ్మాయీ, కరుణా లోనికి వెళ్ళారు.

మూర్తి విసుగుతో పుస్తకం మూశాడు.

మధ్యాహ్నం భోజనంచేసి దినపత్రిక తిరగవేస్తూ కూర్చున్నాడు. కరుణ విచిత్ర ప్రవర్తన గురించే ఆలోచించసాగాడు.

'సంధ్యా!' అని పిలుస్తూ మళ్ళీ వచ్చింది కరుణ.

'పేపర్లోనుండి తలను బయట పెట్టాడు మూర్తి,

చెల్లెండ్లందరూ స్కూలుకు పోయారు. నాన్న ఇంట్లో లేడు. మూర్తి తల్లిని ఎప్పుడో పోగొట్టుకున్నాడు.

'సంధ్యా స్కూలుకు వెళ్ళిందండి' అన్నాడు మూర్తి. ఆ మాటలు పొడిపొడిగా అనిపించాయి కరుణకు.

ఆమె తిరిగిపోలేదు. అలాగే నిలుచుంది. ఏమో మాటాడాలని తాపత్రయ పడుతోంది.

'మీరు రాస్తారట' అంది తలను ఓరగావంచి, చిరునవ్వు నవ్వుతూ.

'ఆఁ...అబ్బే. నాకేం అంతగా రాయడం రాదండీ, ఏదో అప్పుడప్పుడు ఉబుసుపోక కలం ఆడిస్తాను. అంతే' అని ఆరంభ రచయితల సహజ ధోరణిలో చెప్పక పోయాడు మూర్తి.

కరుణ నిలుచునే ఉంది.

సహజంగా ఏ విషయాన్నైనా నిర్లక్ష్యంగా, తేలిగ్గా ఆలోచించే మూర్తిలో ఏదో తికమక కలిగింది.

'అరె! నిల్చునే ఉన్నారేం. కూర్చోండి' అన్నాడు.

కరుణ మేజాబల్లమీద కూర్చుంది.

పొడిపొడి సమాధానం చెప్పి సంపాలను కున్న మూర్తి తానెందుకు ఆమెను కూర్చోమన్నాడో తనకే బోధపడలేదు. ధారాళంగా మొహమాటం లేకుండా మాటాడగలిగే మూర్తికి ప్రస్తుతం భాషా దారిద్ర్యం సంభవించింది.

ఆ నిశ్శబ్దనుండి తేరుకునేలోగా కరుణే అంది.

'మీరో సహాయం చేయాలి నాకు' అని.

మూర్తి నరాలలో వెర్రులు ప్రాకినట్లైంది.

తడబడుతూనే 'చెప్పండి' అన్నాడు.

'మీరు ఉదయమేదో పుస్తకం చదువుతున్నారు' వీమిటది.

'ఓ నవల.'

'మీరు స్త్రీ రచయితల నవలలు కూడా చదువుతారా?'

'అదే దానికేం? మీకెందుకా సందేహం కలిగింది?'

'స్త్రీ రచయితల నవలల గురించి మీ అభిప్రాయం ఏమిటి?'

'సన్నివేశాలు సరళంగా నడుస్తాయి. తీవ్రమైన భావాలమూ గాఢమైన సన్నివేశాలమూ, ఉదాత్తమైన శిల్పంతో రాయలేక పోతున్నారు. పక్షపాత వైఖరి కూడా సమృద్ధిగా ఉంటోంది.'

'మరైతే ఆ శిల్పం ని రచయితలు ఉందంటారు.'

కరుణ సాహితీ జ్ఞానానికి ఆశ్చర్య పోయాడు మూర్తి.

'మీరు శరత్ నవలలు చదివారనుకుంటాను' అన్నాడు.

'శరత్ స్త్రీ పాత్రల గురించి మీ అభిప్రాయం ఏమిటి ?'

'అంత చక్కని పాత్ర సృష్టి మరెవరు చేయగలరు ?'

'అలాంటి పాత్రలు వాస్తవ జగత్తులో కూడా ఉంటాయంటారా ?'

'తప్పక. కాని అరుదుగా ఉంటాయి. ఎంత ఆత్మస్థైర్యం ఉంటే అంతటి సంస్కారాన్ని సంపాదించుకుంటారు.'

'ఆ స్త్రీల సంస్కారాన్ని మీరు సమర్థిస్తారా ?' అని సూటిగా చూస్తూ అడిగింది కరుణ.

'అదేం అలా అడుగుతారు. సంస్కారం అలవరచుకోవడమే చిత్తశుద్ధి అయినప్పుడు, దాన్ని సమర్థించలేకపోవడమేమిటి ?'

'అటువంటి సంస్కారవంతురాండ్రైన స్త్రీలను మీరు ఆదరిస్తారా ?'

ఈ ప్రశ్నకు కాస్త తికమక పడ్డాడు మూర్తి.

'గౌరవిస్తాను' అన్నాడు.

'అయితే ఆదరించరన్న మాట. మీరు నమ్మిన సిద్ధాంతాలను గౌరవిస్తారు కాని, ఆచరణ విషయం వచ్చేవరకు సమాజానికి భయపడి వెనకాడతారు. అంతేనా ?'

కరుణ ఎందుకీవన్నీ అడుగుతోంది. తనను ఎక్కడికి తీసికెళుతోంది. అయినా జవాబు చెప్పాడు:

'మీరు అపార్థం చేసుకుంటున్నారు. 'ఆదరించడం' అనడానికే . మరికొంత నిలువనిచ్చి 'గౌరవిస్తాను' అని అన్నానని ఎందుకు అనుకోగూడదు.'

ఆ మాటకు కరుణ ఏమీ జవాబు చెప్పలేదు. 'సరే వస్తానండి. మావారొచ్చే వేళైంది. వారు ఇంటికొచ్చేవేళకు నేను ఇంట్లో లేకుంటే నాకే రోజంతా చాలా బాధగా ఉంటుంది' అంటూ పోబోయింది.

'ఆగండి. మీరేదో సహాయం అన్నారు.'

'ఆఁ ... మరచేపోయాను. సాయంత్రం వస్తాను. మీరు కొన్ని పుస్తకాలివ్వాలి. బొత్తిగా తోచడంలేదిక్కడ' అంది. మరేమో

సమాధానాన్ని ఆశించిన మూర్తి.

'అంతేనా. ఆగండి. ఇప్పుడే పుస్తకాలు తీసికెళ్ళండి. పగలు చదువుకుందురుగాని' అన్నాడు.

'వద్దండీ. పగలంతా ఇంటివనితోనే పరిపోతుంది. ఇల్లు శుభ్రంగా లేకుంటే మావారు అసహ్యించుకుంటారు. అంతే కాకుండా సాయంత్రం వస్తే మళ్ళీ కాస్సేపు మాట్లాడ్డానికక్కడా అవకాశముంటుంది గదా! వస్తా...' అంటూ నవ్వే చూపులు రువ్వుతూ వెళ్ళిపోయింది.

మూర్తికి కరుణ ధోరణి ఏమీ అర్థం కాలేదు. కాని ఆమెలోగూడా ఎంతో 'బరువు' ఉందని గ్రహించాడు.

తానామెను అపార్థం చేసుకోవడం లేదు గదా! ఏమో... అతడో స్థిరమైన నిర్ణయానికి రాలేకపోయాడు.

'కరుణ స్త్రీ సంస్కారాన్ని గురించి అంత ఎందుకు మాటాడింది. ఆమె జీవితంలో భయంకర రహస్యాలేమైనా దాక్కున్నాయా?' అనే ప్రశ్న లెన్నెన్నో మూర్తిని వెంటాడినాయి.

'ఆమెను గురించి తెలుసుకోవలసిన అవసరం నాకేమిటి?' అని మరోసారి అనుకున్నాడు.

అనుకున్నాడేగాని అతనికే తెలియకుండా

కౌగిలి సంస్కారం

అతని సుప్తచైతన్యం కరుణను వెంటాడుతూనే ఉంది.

సాయంత్రం కాఫీతాగి అలా షికారుకు బయల్దేరాడు మూర్తి. ఇంతలో నలుగురు మిత్రులుకూడా కలిశారు. అందరూ కలిసి ఏటిఒడ్డుకు వెడదామనుకొని బయల్దేరారు.

మిత్రులతో మాట్లాడుతూ వెడుతున్న మూర్తికి 'నమస్కారమండీ!' అనే గొంతు హఠాత్తుగా వినిపించేసరికి ఆ ప్రసార కేంద్రంవైపు చూశాడు... 'కరుణ.'

చిరునవ్వుతో, నిండైన ఆప్యాయతతో 'షికారుకు వెడుతున్నారా' అంది మళ్ళీ.

'అవునండీ' అని రాని నవ్వును తెచ్చుకుని మిత్రులతోబాటు కదలిపోయాడు మూర్తి.

అతని మనస్సులో మళ్ళీ కలవరం చెలరేగింది.

ఏమిటీ ధైర్యం ... ఏమిటీ ప్రవర్తన ఏమీ అర్థం కాలేదు.

మిత్రుల ముఖాల్లో చూపుల్లో ముసిముసి నవ్వుల పోకడలు కనిపించాయి మూర్తికి.

వాళ్ళతో వెళ్ళికూర్చున్నాడేగాని వాళ్ళ

బాతాఖానీలో పాలు పంచుకోలేకపోయాడు.

ఒక రాయిని నీటిలోకి విసిరాడు. సమాంతర వృత్తాలుగా కదలిపోతున్న అలలను అలాగే చూస్తూ ఉండిపోయాడు.

'ఒరేయి! చూడండ్రా?! ఈ రోజా మనవాడు కరుణను లీనం చేసుకున్న బుద్ధమూర్తిలా జీవిత సమస్యకు పరిష్కారం వెతుకుతున్నాడు!' అని ఓ చణుకు విసిరాడో మిత్రుడు.

మిత్రుని మాటలో మూర్తి మనస్సులో గూడా అలలు చెలరేగాయి. ప్రతిపృత్తా లోమా కరుణ రూపమే కనిపించింది అతనికి.

మూర్తి ఇంటికి వచ్చేసరికి రాత్రి ఏనిమిది దాటింది. ఇంటి ముందుకొచ్చేసరికి తలుపు వేసి ఉంది. తలుపు మీద కొడుతూ 'సంధ్యా ... సంధ్యా...' అని పిలిచాడు. లోపలినుండి ఎవరూ పలుకలేదు. బిగ్గరగా పిలిచాడు. లాభంలేదు.

అంతవరకూ తాళం వేసుండేమోననే అనుమానమే అతనికి రాలేదు. ఆ చీకట్లో పైకి తడిమి చూశాడు. అంత లావు తాళం చేతికి తాకింది.

పక్కింటివారికి తాళాలిచ్చారేమో అడుగుదామనుకొని వెనక్కి తిరిగి ఓ సిగరెట్ ముట్టించాడు.

సిగరెట్ అంటుకున్న తర్వాత ఆర్పబోయిన అగ్గిపుల్లను అలాగే పట్టుకుని నిర్వాంతపోయాడు.

అగ్గిపుల్ల వెలుతురులో చిరునవ్వు నవ్వుతూ, తాళాలు చూపిస్తూ కరుణ కనిపించింది.

'మీవాళ్ళంతా సినీమా కెళ్ళారండీ. మీరొస్తే తాళాలిమ్మని సంధ్య నాకిచ్చి పోయింది. ఇవిగో' అంది తాళాలు అందిస్తూ.

'థాంక్సండీ.' అంటూ తాళాలు ఆమె చేతిలోనుండి తీసుకున్నాడు. ఆ తీసుకోవడంలో ఆమె మెత్తని చేయి మూర్తి చేతికి తాకింది. అతని శరీరంలో గగుర్పాటు గలిగి పరవశించిపోయాడు.

వెనకవైపున ఉన్న కరుణను చూస్తూనే ముందుకు తిరిగి తాళం తీశాడు.

అతని వెనుకనే కరుణ కూడా లోపలికి వెళ్ళింది. లైట్లు వేసే ఉన్నాయి. అతనో ఈజీచైర్లో వాలిపోతూ—

'చూశారాండీ ఇది అవస్థ: ఇంత ఆక

లిత్రోవస్తే కరచంలో ఓ ముద్ద పడవేయ డానికి ఎవరూ లేకుంటే ఎలా ఉంటుంది చెప్పండి' అన్నాడు.

'అవును బాధగానే ఉంటుంది. పోనీ మీకేమీ అభ్యంతరం లేకపోతే నేను వడ్డిస్తాను మీకు' అంది కరుణ.

'వొద్దండీ. మీకెందుకు కష్టం. తాళాలు కూడా మీరే తెచ్చారు. మీరు అనవసరంగా శ్రమ పడుతున్నారు' అన్నాడు హీనుభూతితో.

'మీరు మరో భావంతో చెప్పినా నిజమే చెప్పారు. నాకు ఇతరులతో అవసరం కలిగినప్పుడే వారికి సహాయపడడం నా మనస్తత్వానికి గిట్టనిది. సహాయం చేస్తున్నంత సేపూ 'అవసరం' మనల్ని వెక్కిరిస్తూనే ఉంటుంది' అంది కరుణ మూర్తి కళ్ళలోని భావాన్ని గమనిస్తూ.

ఆ మాటలకు మూర్తి ఏమీ సమాధానం చెప్పలేదు. కరుణే మళ్లీ ఇలా అంది.

'మరి మీరు పెళ్లెందుకు చేసుకోలేదు.'

కరుణ ఈ ప్రశ్న అడిగిన తీరు మూర్తికి గిలిగింతలు పెట్టింది.

'ఊరికేనే' అన్నాడు.

'అంటే.'

'అంటే...ఎలా చెప్పేది. ఏమీ లేదే ?'

'మీ వివాహ సమస్య అంత హేతువాదాని కందనీ రహస్యమా.'

'ఛంపేస్తున్నాడు. అవేమీ కావండి. వీరయ్యకో అవకాశం ఇంకా రాలేదు. ఇంకా ఆ తలంపే రావడంలేదు.'

'చూస్తే అలా అనిపించరే మీరు' అంది నలదీసి అడిగే చూపు చూస్తూ.

'నా బలహీనతేమైనా మిమ్మల్ని బాధిస్తే మీరు సీరియస్‌గా తీసుకోవద్దని కోరుతున్నాను.'

'తీసుకుంటే...' అంది సీరియస్‌గానే చూస్తూ.

మూర్తిలో అభిమానం చెలరేగింది.

'తీసుకుంటే...ఏం చేస్తాను ... తీసుకోండి. ఆ మాటకొస్తే మీరేం తక్కువ తిన్నారా' అన్నాడు తడబడుతూ తొందరలో.

ఆ మాట వినగానే కరుణ ఫక్కున నవ్వింది.

'ఎంత తిన్నానో, ఎలా తిన్నానో వివరంగా చెప్పగలరా' అంది నెమ్మదిగా.

'మీరు కూడా మొదట నన్నూ.....'

(వెనక సేజీ చూడండి)

అమృతాంజనం

చప్పున పోగొడుతుంది!

అలుబులు, ఒళ్లనొప్పి, తలనొప్పి, వెబుకులు — వీటిని చప్పున చల్లగా తగ్గించుకోడానికి బాదగా ఉన్నదోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాల పైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది. అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం అరాలేపే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులన్ను, జలుబులను చప్పున చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

(AM-5150)

కడుపు సరిగ్గా లేదా?

వాయువు?
కడుపులో అమ్లము?
గుండెల్లో మంట?
అజీర్ణము?

2 రెప్పనమలండి.

సత్వరం కడుపులో హాయిగా వుంటుంది

కడుపులోని మంటను వెంటనే తగ్గించి ఉపశమనం కలిగిస్తుంది.

(AM/AJ/4d (a))

ఆగిపోయాడు:

'ఊఁ...మిమ్మల్ని' అని పై మాట కోసం తొందరపెట్టింది కరుణ.

'ఎందుకు లెండి' అని విషయం మార్చి 'అది సరేగాని ఇంత రాత్రి మీరు అక్కడ ఉంటే మీవారు వస్తే ఎలా?' అన్నాడు పక్కకు చూస్తూ.

'వారు పన్నెండు కాందే ఇంటికి రారు.'

'అదే అంతవరకూ ఏం చేస్తుంటారు.'

'వారికి ఈ ఊళ్లో ఒక స్నేహితురాలుంది. అర్ధరాత్రివరకూ అక్కడే గడిపి ఇంటికొస్తారు.'

'అబ్బ! ఇక చెప్పకండి. వింటేనే బాధగా ఉంది. మీరెంత తేలిగ్గా చెప్తున్నారు. ఎలా సహిస్తున్నారు' అన్నాడు ముఖంలో తీవ్రమైన పానుభూతి ఛాయల్ని ప్రదర్శిస్తూ.

'సహనం సంస్కార లక్షణానికి విరుద్ధమాండి' అంది ప్రసన్నంగా.

'విరుద్ధం కాదనుకోండి. కాని సహనానికి కూడా హద్దు లుంటాయంటాను.'

'ఉంటాయనే అనుకుందాం. కాని నా పరిస్థితుల్లో సహనం విడిస్తే కలిగే మేలు నాకేమీ కనిపించడంలేదు. నేను చేయగలిగింది కూడా ఏమీ లేదు' అంది రైన్యంగా.

'ఆకర్షరూపిణి—ఆడది తలుచుకుంటే పరిస్థితులను తప్పక అనుకూలంగా తిప్పుకోగలదు. మీరతడిని ఎలా ఎలా భరిస్తున్నారో నా కర్థం కావడంలేదు' అన్నాడు ఆవేశంతో.

'భరించక ... ఈ రాత్రికి రాత్రే లేచి వస్తే నన్ను మీరు పెండ్లాడ్తారా?' మూర్తి మొహంలోకి సూటిగా చూస్తూ అడిగింది కరుణ.

లైన్ కెపాసిటీ విద్యుత్తు జలజలా వళాలలో పారినట్లనిపించింది మూర్తికి.

'అబ్బే!... మీరు తొందరపడుతున్నారు' అని ఇంకా మరేమీ అనడం తోచక 'గొంతు ఆరిపోతుంది. ఫ్లాస్కులో కాఫీ ఉందేమో చూస్తాను. కాస్త తాగి మాటాడదాం' అని లేచి వంటింట్లోకివెళ్ళి ఫ్లాస్కు తెచ్చాడు.

కరుణ అతని చేతిలోనుండి ఫ్లాస్కును తాళ్ళుని 'మీరు కూర్చోండి, ఆడవాళ్ళున్నప్పుడు మగవాళ్ళు ఇలాంటి పనులు చేయకూడదు' అంటూ రెండు కప్పుల్లో

కౌగిలి సంస్కారం

(21వ పేజీ తరువాయి)

కాఫీ పోసింది.

సూటిగా మూర్తి కళ్ళల్లోకి చూస్తూ చిరునవ్వు నవ్వుతూ అతనికి కప్పు అందించింది.

వంగిన ఆమె ముఖంలోని సౌందర్యం ట్యూబ్‌లైట్ కాంతిలో జిగేల్‌మని మెరసిపోతోంది. నిండు అవయవాలు బిగుసైన రవికనుండి పొడుచుకు వస్తున్నాయి.

కాఫీ కప్పు అందుకుని కదలకుండా చూచాడామెను. కరుణ వాల్జడలోని విరజాజుల ఘుమాయింపుకు మూర్తికి మత్తెక్కిపోయింది.

లేచి నిలుచున్నాడు. ఆమె ముఖంలోనే చూపులు నిలిపి పిచ్చివానిలా చూచాడు.

హఠాత్తుగా కరెంట్ ఆఫ్ అయిపోయింది.

అతని అంతరాంతరాలలో నిద్రపోతున్న నరాల బిగువు ఆ చీకటిలో ఒక్కసారిగా మేల్కొంది.

అమాంతం కరుణను గట్టిగా కౌగలించుకున్నాడు. ఆమె శరీరమార్దవాన్ని కొన్ని క్షణాలపాటు అనుభవించాడు.

తాగినవాడి కళ్ళమీద వెలుతురు పడినట్లుగా వెంటనే మళ్ళీ కరెంట్ వచ్చేసింది.

ఒక్కసారిగా బెదిరిపోయి కరుణను విడిచిపెట్టి కుర్చీలో వాలిపోయాడు.

కరుణలో ఎలాంటి సంచలనం లేదు.

'మీ సంస్కారం ఇంతవరకు వచ్చిందన్న మాట' అని మెల్లిగా అంది.

మూర్తి ముఖం పక్కకుపెట్టి 'ఏదు కరుణా...నీవు నన్నూ...'

'అపార్థం చేసుకుంటున్నానంటారు. అంతేనా' అని అతనికి జవాబు సందించింది కరుణ.

'అవును. నా ప్రవర్తనలో నాకేమీ దురుద్దేశ్యంలేదు. 'నేను' అనేదేదైనా మనలో ఉంటే అదిచేసిన పని కాదిది.'

కరుణ ఒక్కసారిగా నవ్వింది:

'అబ్బ. మీ అంతటి సమర్థ రామదాసులను ఇంతవరకూ చూడలేదండీ' అంది.

'నాస్తవాన్ని సమర్థించుకోవడంగా అనుకుంటే మీ ఇష్టం' అన్నాడు.

ఇంతలో 'అన్నయ్యా!' అంటూ సంధ్య ఇంట్లోకి వచ్చింది. వాళ్ళిద్దర్నీ చూసి నిర్ఘాంతపోయింది.

'సరే వస్తానండీ, వస్తా సంధ్యా' అంటూ వెళ్ళిపోయింది కరుణ.

ఆనాటినుండీ ఒకవారం రోజులవరకూ కరుణ మూర్తి ఇంటికి రాలేదు.

ఒకనాడు ఉదయం ఒక చిన్నఅమ్మాయి వచ్చి మూర్తికి ఒక చీటీయిచ్చి వెళ్ళిపోయింది: చీటీ విప్పాడు మూర్తి.

'ప్రియమిత్రులు మూర్తిగారికి,

హృదయాంజలి.

అత్యవసరమైన పనిదల్ల మా వారిని మరో ఊరికి బదిలీ చేశారు. మేం ఈరోజు సాయంత్రమే వెళుతున్నాం. ఇక నేను మళ్ళీ కనపడనేమో.

నిజంగా మీరు నన్ను అపార్థం చేసుకున్నారు. నేను నా అభిమాన కళలకూ, నిజాయితీకి ఇచ్చిన విలువను స్త్రీ పురుష సంబంధాల కివ్వను. ఈ ఛాస్యాలూ, దాపరికాలూ నాకు గిట్టవు, సాహిత్యమంటే నాకు ఎంతో ఇష్టం, అలాంటి సాహిత్య గోష్ఠిని కోరే నేను మీ స్నేహాన్ని కోరాను.

కాని మీ ధోరణికి నేను కూడా ఎంతవరకు బాధ్యురాలను అని ఇప్పుడాలోచిస్తున్నాను.

అయినా మీ స్నేహాన్నీ, సహవాసాన్నీ ఎప్పటికీ ఆహ్వానిస్తాను.

నేను మిమ్మల్నేమీ కోరలేదు. ఈ ఒక్క కోరికను తిరస్కరించకుంటా నామీద మీరు ఓపాట రాసి పంపండి.

ఇంత—

మీ

'కరుణ'

ఉత్తరం చదవగానే నీటి అలలలో తేలిపోయే సమాంతర వృత్తాలు స్ఫురించాయి మూర్తికి. ఒకదాని చలనానికి మరొకటి ప్రేరకమైనా అని కలియవు అంతే—